


## విద్యా సంస్థల ఆరంభానికే పాఠ్య పుస్తకాలు

ప్రజాశక్తి-కడియం

వచ్చే విద్యా సంస్థల ఆరంభానికే విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు అందించేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోందని, సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా కమ్యూనిటీ మొదలైజేషన్ అధికారి కె.శ్రీనివాసరావు అన్నారు. గురువారం శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష అభియాన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జె.స్నేహలత కడియం ఒకటో నెంబర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పాఠ్య పుస్తకాలు, నోట్స్ తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో కొత్త సిలబస్‌తో 9వ తరగతి పాఠ్య పుస్తకాలు రానున్నాయన్నారు. పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, దుస్తులు విద్యా సంవత్సరం ఆరంభం నాటికే విద్యార్థులకు చేరతాయన్నారు. ప్రభుత్వం అందించే ఆరోగ్య పరీక్షలు కూడా విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# క్రికెట్ హోరు.. బెట్టింగ్ జోరు..

- చేతురు మారుతున్న రూ.కోట్లు
- ఆర్థికంగా చితికిపోతున్న యువత
- ఆందోళనలో తల్లిదండ్రులు



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పొలిటికల్ పెద్దల అండదండలతో జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. ప్రత్యక్షంగా బుకీలు నడిపిస్తున్నప్పటికీ పరోక్షంగా పలువురు ప్రజా ప్రతినిధుల అండదండలు ఉన్నట్టు తెలుస్తోంది, నూతన సాంకేతిక టెక్నాలజీ ఉపయోగించుకుని బెట్టింగ్ ద్వారా రోజూ రూ.కోట్లు చేతులు మారుతున్నట్లు సమాచారం. నేరుగా క్యాష్ కాకుండా ఈసారి లావాదేవీలన్నీ డిజిటల్ పేమెంట్లలోనే జరుగుతున్నాయి. ప్రస్తుతం ఐపిఎల్ క్రికెట్ పోటీలు జోరుగా సాగుతున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రోజూ కోట్లలో బెట్టింగ్ జరుగుతున్నట్లు అంచనాగా తెలుస్తోంది. బెట్టింగుల ఫలితంగా కొందరు ఆర్థికంగా చితికిపోయి అప్పులపాలు కావడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. బెట్టింగ్ ఒకప్పుడు ప్రధాన పట్టణాలకే పరిమితం అయ్యేది. అయితే ఇప్పుడు ఆండ్రాయిడ్ ఫోన్ల పుణ్యమా అని పల్లెలకు కూడా పాకింది. ఇంట్లో కూర్చుని టీవీ చూస్తూ బెట్టింగ్ ఆడే సదుపాయాలు ఉండడంతో అందరూ దీనికి బానిసలవుతున్నారు. ఒకప్పుడు చదువుకునే వ్యక్తులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఈ మహమ్మారి బారిన పడేవారు. అయితే ఇప్పుడు రోజువారి కూలీలు మొదలుకుని కొందరు మహిళలు కూడా బెట్టింగ్‌కు పాల్పడుతుండడం గమనార్హం.

**స్మార్ట్ ఫోన్లలో తేలికగా బెట్టింగులు**

స్మార్ట్ ఫోన్‌లో బెట్టింగ్ యాప్‌లు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. ఇవన్నీ ప్లేస్టోరులో ఉండక పోవడం గమనార్హం. కేవలం గూగుల్‌లోనే లభ్యమవుతాయి. వీటిలో కొన్ని బెట్టింగ్ యాప్‌లను పరి శీలిస్తే.. స్కై ఎక్సేంజ్, ఎబి 247, లార్డ్స్ ఎక్సేంజ్, లోటాస్ బుక్ 247.. తదితర యాప్‌లు ఉన్నాయి. యాప్‌లో బెట్టింగ్ ఆడాలంటే తొలుత ఆ లింకును క్లిక్ చేస్తే మన వివరాలు పొందుపరుస్తూ లాగిన్ అవ్వాలి. యాప్ నిర్వాహకులు మనకు యూజర్ ఐడి, పాస్‌వర్డ్ పంపుతారు. మనం పాస్‌వర్డ్ ఛేంజ్ చేసుకోవచ్చు. వెంటనే మనం బెట్టింగ్ ఆడేందుకు మనం డబ్బులు డిపాజిట్ చేసేందుకు గాను డిజిటల్ పేమెంట్ కోసం కొన్ని అకౌంటు నెంబర్లు ఇస్తారు. డిజిటల్ పేమెంట్స్ యాప్ ద్వారా డిపాజిట్ చేయాల్సి ఉంది. మ్యాచ్‌లో గెలిచిన తరువాత మనం డబ్బు విత్‌డ్రా కోసం మన బ్యాంకు వివరాలను అందించాలి. ఇవన్నీ లాగిన్ కావడం పూర్తయితే యాప్‌లో మ్యాచ్ బెట్టింగ్ ఉంటుంది. ఏ జట్టుపై ఎంత బెట్టింగ్, ఏ బాల్‌కు ఎంత.. క్రికెట్ పరిబాషలో ఈటింగ్, బెట్టింగ్ అనే పరిబాషల ద్వారా ఈ బెట్టింగ్ తతంగం సాగుతున్నట్లు తెలుస్తోంది.

**పల్లెలకూ విస్తరిస్తున్న బెట్టింగ్ సంస్కృతి**

ఒకప్పుడు మహానగరాలకే పరిమితమైన బెట్టింగ్ తర్వాత కాలంలో పట్టణాలకు తాజాగా పల్లెలకు విస్తరించింది. యువతే లక్ష్యంగా బుకీలు చక్రం తిప్పుతున్నారు. గతంలో బెట్టింగ్ ఆడాలంటే బుకీల ద్వారా తతంగం నడిచేది. బుకీతోనే సంప్రదింపులు జరిపి బెట్టింగ్ కాసేవారు. అయితే పోలీసుల నిఘా ఎక్కువగా ఉండడంతో బెట్టింగ్ మాఫియా రూటు మార్చింది. యాప్‌ల ద్వారా బెట్టింగ్ కొనసాగిస్తోంది. క్రికెట్ ఆడే రోజుల్లో నిర్వాహకులు, బుకీలు కొన్ని యాప్‌లను సృష్టించి వాటి ద్వారా తాపీగా ఆడుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గూగుల్‌లోకి వెళ్లి బుకీలు పంపిన లింకులను క్లిక్ చేస్తే ఎవరి వివరాలు వారు పొందుపరిస్తే బెట్టింగ్ ఆడుకోవచ్చు. అయితే ఆటలో పాల్గొనేందుకు ముందుగా టోకెన్ అడ్వాన్స్ వసూలు జరుగుతుంది. యాప్‌ల ద్వారా బెట్టింగ్ చాలా ఈజీగా ఉండడంతో సరదా కోసం కొంతమంది యువకులు బెట్టింగ్ కాస్తున్నారు. సిగరెట్, మద్యం మొదలెట్టి దానికి ఎలా బానిసలవుతున్నారో అలాగే బెట్టింగ్ మొదలుపెట్టి దానికి బలైపోతున్నారు. డబ్బు ఒకసారి గెలుచుకుంటే గంటల వ్యవధిలోనే లక్షాధికారులు కావాలన్న ఆశతో స్థోమత కంటే అప్పులు చేసి బెట్టింగ్ కాస్తున్నారు. మ్యాచ్ ఫలితాలు తలకిందులైతే ఆర్థికంగా నష్టపోతున్నారు. పోలీసు అధికారులు ఆన్‌లైన్ బెట్టింగ్‌పై నిఘా పెట్టి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## నూరు శాతం ఇళ్ల లక్ష్యం పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లాకు కేటాయించిన ఇళ్ళ నిర్మాణాల లక్ష్యాలను నూరు శాతం సాధించామని, కొత్తగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి వెలగపూడిలోని సిఎస్ కార్యాలయం నుంచి రీ సర్వే పనులు, జాతీయ రహదారులు, హౌసింగ్ లక్ష్యాలు, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఇళ్ల నిర్మాణాలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె.మాధవీలత, జెసి ఎన్.తేజ్ భరత్, ఎపి సీడ్స్ ఎమ్‌డి శేఖర్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో వెబ్ ల్యాండ్ 2.0 వెర్షన్‌కు చెందిన 45 గ్రామాల్లో సర్వేకు చెందిన 41 గ్రామాల్లో పూర్తి చేసి, 4 గ్రామాల్లో ప్రగతిలో ఉన్నట్లు తెలిపారు. హౌసింగ్‌కు సంబంధించి గత మూడు వారాల్లో 10,284 ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి సాధించినట్లు చెపాప్రు. జిల్లాలకు ఇంటి నిర్మాణ లక్ష్యం 15,366 కాగా నూరుశాతం ప్రగతి చూపడం ద్వారా 15,384 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసినట్లు తెలిపారు.

జిల్లాలో 18,45,65 ఎకరాల ఈ క్రాప్ నమోదు చేసినట్టు చెప్పారు. దీనిలో 98 శాతం మంది రైతుల వివరాలు ఇకెవైసి పూర్తి చేసినట్లు తెలిపారు. వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం కోసం 162 దరఖాస్తులు రాగా 121 సిహెచ్‌సిలు 50 శాతం వాటా ధనం చెల్లించినట్టు చెప్పారు. 99 యూనిట్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వైయస్ఆర్ చేయూత కింద 8,346 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు.

ఉపాధి హామీ పథకం అమలులో ఉపాధి కల్పనలో భాగంగా కనీస వేతనం రూ.272 ఉండేలా చర్యలు తీసుకుంటామని మాధవీలత పేర్కొన్నారు. ఈ మేరకు క్షేత్ర స్థాయి అధికారులకు పనులు గుర్తించడంలో భాగంగా కనీసం 90 రోజుల ఉపాధి హామీ ఇవ్వడం ద్వారా ఆయా కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.



టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్, జెసి

## నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

శుక్రవారం నుంచి ఈ నెల 20 వరకూ గడప గడపకూ 'జగనన్నే మా భవిష్యత్తు', 'మా నమ్మకం నువ్వే జగనన్నా' నినాదంతో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. గురువారం స్థానిక వివిఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఇందుకు సంబంధించి పోస్టర్స్‌ను ఎంపీ భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా సిఎం జగన్ అడుగులు వేస్తున్నారని, దీనిలో భాగంగానే పేదలకు సంక్షేమ పథకాలను ఒక మహా యజ్ఞంలా అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర జనాభాలోని 5 కోట్ల మందిలో 87 శాతం సంక్షేమ ఫలాలను పొందుతున్నారని తెలిపారు. వారందరికీ జగనన్న ఒక నమ్మకం, కొండంత భరోసా అని చెప్పారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు జరగడం లేదని ఎంపీ భరత్ కొనియాడారు. రాష్ట్రంలో జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్ళలో సంక్షేమ పథకాల పేరుతో ప్రజల బ్యాంకు అకౌంట్లలోకి నేరుగా జమ చేసింది రూ.2.97 లక్షల కోట్లని ఎంపీ భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, గాండ్ల తెలికుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సంకిస భవానీ ప్రియ, సిటీ మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, ఖాదీ బోర్డు వైస్ ఛైర్‌పర్సన్ పిల్లి నిర్మల, వక్ఫ్ బోర్డు ఛైర్‌పర్సన్ ఆరిఫ్, గౌడ శెట్టిబలిజ ఈడిగ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాలిక శ్రీను, సిటీ యూత్ అధ్యక్షుడు పీతా రామకృష్ణ, ఎన్‌వి.శ్రీనివాస్, మార్గాని సురేష్, పోలు విజయలక్ష్మి, కాటం రజనీకాంత్, అన్నపూర్ణ రాజు, డాక్టర్ అనుసూరి పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

### జగనన్న కిట్ల పంపిణీ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి గ్రామంలోని ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో గురువారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి సంబంధించిన కిట్లను ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పంపిణీ చేశారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రేపటి నుంచి జరగనున్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం సుబ్బరాయపురం గ్రామానికి చెందిన రాపాక వీర్రాజు పూరిల్లు గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. వీర్రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి రోజు మాదిరిగానే కూలి పనికి వెళ్ళిన సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోయింది. వారికి సంబంధించి విలువైన పత్రాలు, సామగ్రి మంటల్లో కాలి బూడిదయ్యాయి.

## వాలీబాల్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు

ప్రజాశక్తి-నిడదవోలు

పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వాలీ బాల్ పోటీలను బివిఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత బయ్యే చంద్రకుమార్ గురువారం ప్రారంభించారు. పూలే అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌక్ వద్ద వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జువ్వల రాంబాబు, బొచ్చా కృష్ణ, టి.నాని, నంగాల రాజు, టి.సర్వేశ్వర రావు, వి.రాజేష్, వినయ్, గోపి, గారపాటి ప్రసన్న కృష్ణ, డొంకా రమేష్ పాల్గొన్నారు.

## సమష్టి కృషితో నాణ్యమైన ఉన్నత విద్య

ప్రజాశక్తి-రాజానగరం

ఉన్నత విద్యరంగంలో మెరుగైన మార్పులను తీసుకువస్తున్నామని, విశ్వవిద్యాలయాలతో పాటు అనుబంధ కళాశాలలు సమష్టిగా సహకరించి రాష్ట్రంలోని నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు కషి చేయాలని ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ఆచార్య కె.రామ్మోహనరావు అన్నారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్రటరీస్ అండ్ కరస్పాండెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ఆచార్య కె.రామ్మోహనరావు, విసి ఆచార్య జివిఆర్.ప్రసాదరాజు హాజరై నన్నయ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులఅర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు డీన్ ఆచార్య కె.శ్రీరమేష్ అధ్యక్షత వహించారు. దీనిలో యాప్షీ వైస్ చైర్మన్ ఆచార్య కె.రామ్మోహన్ రావు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వహించిన ఇండియా స్కిల్స్ రిపోర్ట్ సర్వేలో ఎక్కువ ఇంటర్న్‌షిప్‌లు చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. చెప్పారు. న్యూమరికల్ స్కిల్స్, ఫిమేల్ ఎంప్లాయిబిలిటీ వంటి విషయాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ ఉన్నత స్థానంలో ఉండడానికి కారణం అనుబంధ కళాశాలల కషి అన్నారు. కళాశాలల్లో వసతులు, వనరులు, సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించి నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఇసి సభ్యుడు డాక్టఉర్ బి.జగన్మోహనరెడ్డి, స్టేట్ ఇంటర్ షిప్ కోఆర్డినేటర్ దినేష్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.లింగారెడ్డి పాల్గొన్నారు.

### వైద్య ఖర్చులకు సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

కిడ్నీలు పాడై అనారోగ్యంతో బాధ పడుతున్న వేగేశ్వరపురం గ్రామానికి చెందిన శూలా నాగరాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం మానవత సంస్థ గురువారం రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేసింది. దీంతోపాటు మలకపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి పి.అన్నపూర్ణ మరో రూ.మూడు వేలు, మానవత రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య రూ.500 నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సురేష్, కార్యదర్శి సుబ్బారావు, సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్ రీజనల్ చైర్మన్ చంద్రయ్య ఈసీ నెంబర్ సనపల రాజశేఖర్ పూర్వపు అధ్యక్షులు అప్పన చంద్ర ధర గుప్త తదితరులు ఉన్నారు.

### పశువులకు కృత్రిమ గర్భధారణ

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని నేలటూరులో రైతు భరోసా కేంద్రం వద్ద గురువారం పశువిజ్ఞాన బడి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖాధికారి యు.ముఖేష్ మాట్లాడుతూ పాడి పశువుల కలిగిన రైతులు వారి పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణకు టీకాలు వేయించుకోవాలన్నారు. నాలుగు నెలల పాటు పశ వులకు కత్రిమ గర్భధారణ ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. పశువుల పోషణపై పూర్తి అవగాహన కలిగి ఉంటే పాల దిగుబడి పెరిగి రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్‌తో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

**ప్రజల ఆరోగ్య రక్షణకు భరోసా ఇస్తూ ఫ్యామిలీ డాక్టర్ పథకంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పలువురు ప్రజా ప్రతినిధులు అన్నారు. గురువారం పలుచోట్ల ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**కొవ్వూరు రూరల్‌లోని** కాపవరంలో హోమ్ మంత్రి డాక్టర్ తానేటి వనిత, జిల్లా కలెక్టర్ కె.మాధవీలత ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ ఆధునిక వైద్య సేవలను అదీ సొంత ఊరిలో, సొంత గడపలో అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో బహత్తర పథకం 'ఫ్యామిలీ డాక్టర్'ను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. పథకం అని అన్నారు. గ్రామాల్లో నివసించే పేదలకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ప్రతి మండలంలో రెండు పబ్లిక్ హెల్త్ సెంటర్లు ఉంటాయని, ప్రతీ సెంటర్‌లో ఇద్దరు వైద్యులు, అవసరమైన సిబ్బంది, మౌలిక సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎంపిపి కాకర్ల నారాయణుడు, బండి పట్టాభి రామారావు, డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు, కొవ్వూరు ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, జి.వరలక్ష్మి, ఎస్.ధర్మరాజు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ఉండ్రాజవరంలో** మోర్త గ్రామంలో 104 వాహనాన్ని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ చిటికిన సుజని, ఉప సర్పంచ్ దాపర్తి రామసందీప్, ఎంపిటిసి వెలిగట్ల రాణి, జానీ, నాగలక్ష్మి, వైసిపి గ్రామాధ్యక్షుడు సిహెచ్.సూర్యనారాయణ పాల్గొన్నారు. **కడియం** మండల కేంద్రంలో వైసిపి రూరల్ వైసిపి కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ జెస్సీ పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు వై.స్టాలిన్, ఎంపిడిఒ రత్నకుమారి, డిప్యూటీ డిఎం హెచ్‌ఒ డాక్టర్ కె.సుధాకరరావు, జిల్లా మలేరియా అధికారి జి.వీర్రాజు, డాక్టర్ లక్ష్మి దేవి పాల్గొన్నారు. **గోపాలపురం** పేదలకు ఆధునిక వైద్యాన్ని ఉచితంగా అందించడమే ఫ్యామిలీ ఫిజిషియన్ ముఖ్య ఉద్దేశమని ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు అన్నారు. కరిచర్లగూడెంలో 104 వాహనాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచ్ పటాన్ అన్వర్ బాషా, ఇళ్ల భాస్కర్‌రావు, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు ఎండపల్లి కవిత, సర్పంచులు ఎండపల్లి శేఖర్ బాబు, మల్లిపూడి అచ్చిబాబు, ఉప సర్పంచ్ గాలికి శ్రీనివాస్, వైద్యులు కరిష్మా బేగం, స్వర్ణలత, దుర్గ భవాని, సాంబశివరావు, గంగాధర్‌రావు, నాగదేవి, బండి కనకదుర్గ, ఈర్పిన సుబ్రహ్మణ్యం, వంగా మురళి పాల్గొన్నారు.


కొవ్వూరులో మాట్లాడుతున్న మంత్రి వనిత

## తగు వైద్య పరీక్షలతో ఆరోగ్య రక్షణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తగు వైద్య పరీక్షలతో ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, డిఎంహెచ్‌ఒ ఆధ్వర్యంలో స్థానిక గౌతమి జీవ కారుణ్య సంఘంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. వద్ధాప్యంలో పలు అనారోగ్య సమస్యలు రావడం సహజమేనన్నారు. కానీ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఇసిజి, బిపి, సుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఆశ్రమవాసులందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వంశీ, డాక్టర్ పవన్ కిశోర్, డాక్టర్ మేరీ వసంత, డాక్టర్ మదుల, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మనోజ్, డాక్టర్ లలిత, పానెల్ లాయర్ వి.సుజాత, ఎం.శ్రీను పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి ప్రత్యూషకుమారి

కార్టూ'నిజం'




## 'ఒంటి పూట' పట్టని ప్రయివేటు

ప్రజాశక్తి-కడియం

ప్రభుత్వం అధికారికంగా ఒంటిపూట బడులను ప్రకటిస్తే మాకేంటి. మా బడులు మా ఇష్టం అంటూ వ్యవహరిస్తున్నారు ప్రైవేటు బడుల యజమాన్యం. వారం రోజులుగా వాతావరణంలో మార్పులు సంభవించి భానుడు ప్రతాపం చూపిస్తుంటే, యుక్త వయసుల వారు సైతం బయటికి రావడానికి భయపడుతున్నారు. ఇటువంటి వాతావరణ పరిస్థితుల్లో నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి చదువుతున్న చిన్నారులు సైతం ఒంటిపూట బడులు పెట్టకపోవడం చాలా దారుణమైన విషయం. ఒకపక్క ప్రైవేట్ యాజమాన్యం ర్యాంకులు ర్యాంకులు అంటూ బాల్యాన్ని చిదిమేస్తూ చిన్నారుల హక్కులను కాలరాస్తున్నా అధికారులు నిమ్మకుండడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పబ్లిక్ పరీక్షలు రాసే పదో తరగతి పిల్లల విషయంలో తప్పనిసరి కానీ, నిండా ఐదేళ్లు రాని వారిని సైతం ఇలా మండుటెండలో మాడ్చేయడం సరికాదంటున్నారు. విద్యాధికారులు తక్షణం స్పందించకపోతే ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. దీని ఎంఇఒ వి.లజపతిరాయ్‌ను వివరణ కోరగా ఒంటిపూట బడులకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులను అన్ని స్కూళ్లకూ అందజేశామని చెప్పారు. ఖచ్చితంగా ఉత్తర్వులను అమలు చేయాలని, ఇందులో ఎవరికీ ఎటువంటి మినహాయింపూ లేదన్నారు. పూర్తి రోజంతా బడులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి రాలేదని, తనిఖీలు నిర్వహించి, తగు చర్యలు చేపడతామన్నారు.


పొంగి పొర్లుతున్న డ్రెయినేజీ నీరు

### పొంగుతున్న డ్రెయినేజీ

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండల కేంద్రమైన తాళ్లపూడిలో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచి నటరాజ్ థియేటర్‌కు వెళ్లే రోడ్డుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతూ దుర్గంధం రావడంతో సమీప ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీకి దగ్గరలో ఉచిత కంటి వైద్య పరీక్ష కేంద్రం ఉండడంతో వైద్య పరీక్షల కోసం వచ్చే వ్యక్తులు దుర్గంధాన్ని భరించలేక పోతున్నామని వాపోతున్నారు. దీనికి తోడు ఈ వీధికి దగ్గరలో మాంటిస్సోరి పాఠశాలతో పాటు సచివాలయం కూడా ఉండడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు సచివాలయానికి వచ్చే ప్రజలు కూడా దుర్గంధం వలన ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై గ్రామ కార్యదర్శి డి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా వెంటనే డ్రైనేజీ మరమ్మతు పనులు చేపడతామని తెలిపారు.

## విద్య ద్వారానే సమాజంలో తగిన గుర్తింపు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

చదువుకోవడం ద్వారానే సమాజంలో తగిన గుర్తింపును సాధించగలుగుతారని ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ గుబ్బల రాంబాబు, కన్వీనర్ అజ్జరపు వాసు, కన్వీనర్స్ వైరాల అప్పారావు, అమీర్ పాషా, సమ్మతం గన్నయ్య తెలిపారు. నగరంలోని 48వ డివిజన్‌లో అజ్జరపు వాసు కార్యాలయం వద్ద గురువారం ఉత్సవ సమైక్య యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రపంచ మేధావిగా గుర్తింపును సాధించారని ఆ దిశగా ప్రతి ఒక్కరూ విద్యపై దష్టి సారించాలన్న లక్ష్యంతో ఏటా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చదువుకోవడం ద్వారానే సమాజ అభివద్ధి సాధ్యమవుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వ్యక్తిగత గుర్తింపుతోపాటు సమాజాభివద్ధిలో భాగస్వాములు కావాలని వారు కోరారు. అంబేద్కర్ ఆలోచనా విధానంతో సమాజాభివద్ధిలో తమ వంతు బాధ్యతను నెరవేర్చేందుకు ఐక్యవేదిక కృషి చేస్తోందన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని వై.జంక్షన్ నుంచి గోకవరం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహం వరకు అంబేద్కర్ జయంతి ఉత్సవ సమైక్య యాత్రను నిర్వహించాలని ఐక్యవేదిక నిర్ణయించినట్టు తెలిపారు. ఈ ఏడాది మరింత ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ యాత్ర నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని వేదిక నాయకులు తెలిపారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రవేట్ సెక్టార్లలో ఉద్యోగాలు నిర్వహిస్తున్న వారి డ్రెస్ కోడ్‌తో యాత్రకు అగ్రభాగాన ముందుకు సాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి బాబ్జి, కప్పల వెలుగుకుమారి, తురకల నిర్మల, పాము బాబూరావు, తాళ్లూరి బాబూ రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, తిరగటి దుర్గా, విజ్జిన మధు, ఖండవల్లి లక్ష్మి, రేగుళ్ల బాల శ్రీధర్, చెక్కా నవీన్, మోతా నాగలక్ష్మి పాల్గొన్నారు.

### సీతానగరంలో ఉపాధి హామీ ఎపిడి పర్యటన

ప్రజాశక్తి - సీతానగరం

ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాస్ మండలంలో గురువారం పర్యటించారు. అమత సరోవర్ చెరువులుగా గుర్తించిన నాగంపల్లిలో రాముడు చెరువు, చీపురుపల్లిలో కొరవారి చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు.

### ఫ్లిప్‌కార్ట్ 'వ్యాపారి దివస్' ప్రారంభం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ కంపెనీ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ 'వ్యాపారి దివస్'ను గురువారం ప్రారంభించామని ప్రకటించింది. ఈ క్యాంపెయిన్ అన్ని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్స్, మొబైల్ అప్లికేషన్లలో అనేక డీల్స్ అందిస్తున్నట్టు ప్రకటించింది. 'టూటేగా ఫాయిదే కా రికార్డ్' అనే ట్యాగ్లిన్, డిస్కవరీ జోన్, వ్యాపారి దివస్ స్పెషల్స్, బై వన్ గెట్ వన్ ఆఫర్, ఫ్లాష్ డీల్ తదితర అనేక ఆకర్షణీయమైన ఆఫర్లతో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్టు బిజినెస్ హెడ్ కోటేశ్వర్.ఎల్‌ఎన్ తెలిపారు.

### సిఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని నలుగురికి గురువారం రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ అందజేశారు. నగరంలోని వివిఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ చెక్‌లను అందజేసి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

### ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగరం

పోలీస్ స్టేషన్ వెనుక వీధిలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఎస్‌ఐ శుభ శేఖర్, సిపిఐ ఎంఎల్ నాయకుడు పలివెల వీరబాబు గురువారం ప్రారంభించారు. అనంతరం వీరబాబు మాట్లాడుతూ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ కార్యాలయం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికోసం ప్రత్యేక చొరవ తీసుకుని కార్యాలయం ఏర్పాటుకు తన వంతు కృషి చేసినట్టు చెప్పారు. పాత్రికేయులు సామాజిక న్యాయం కోసం ఉత్సాహంతో వార్తలు రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చెరుకూరి సూరిబాబు, శివప్రసాద్, కొల్లి పోసియ్య, కరీముల్లా, వినయ్ కుమార్, సుంకర సతీష్, కొల్లి రాజు, సత్తిబాబు, సూరిబాబు దుర్గారావు, కొల్లి నారాయణరావు, కొప్పాక రాజారావు, నందమూరి చిట్టిస్వామి, సిద్దే నాగరాజు పాల్గొన్నారు.

## నేరాలు ఘోరాలు

### జారిపడి కార్మికుని మృతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ అచ్చుతాపురం పరిధిలో గైగలపాడుకు చెందిన వాసనశెట్టి దుర్గాప్రసాద్(24) అచ్యుతాపురం వద్ద ఒక అపార్ట్మెంట్‌లో కార్మికునిగా పని చేస్తున్నాడు. ఉదయం 11 గంటల ప్రాంతంలో చివరి అంతస్తులో పని చేస్తుండగా కాలుజారి కిందపడి అక్కడికక్కడ మృతి చెందాడు. మృతుని దుర్గప్రసాద్‌కు గత సంవత్సరం పెళ్లి కాగా, 2 నెలల పాప ఉంది. విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. వన్ టౌన్ సిఐ కృష్ణ, ఎస్ఐలు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేస్తా నని బిల్డర్ హామీ ఇవ్వడంతో కార్మికులు కూడా ఎటువంటి ఆందోళన నిర్వహించ కుండా కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని సిఐ కృష్ణ తెలిపారు .


క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న వైద్యులు

### బస్సు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

తెలంగాణ ఆర్‌టిసి బస్సు ఢీకొట్టిన సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం కరిచర్లగూడెం నుంచి గోపాలపురం మార్గం మధ్యలో చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు, వైద్యులు తెలిపిన గోపాలపురం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి దేవి, ప్రత్తిపాటి నిహారిక, సొంత అక్క చెల్లెళు . వీరు ఇద్దరూ కలిసి జగన్నాథపురంలోపి పౌల్ట్రీ లో కూలి పని చేసేందుకు వెళుతుంటారు. అయితే గురువారం పనికి వెళ్లి తిరిగి సాయంత్రం అదే పౌల్ట్రీ లో పనిచేస్తున్న పిడుగు శివప్రసాద్ ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ క్రమంలో కరిచర్లగూడెం నుంచి గోపాలపురం వచ్చే మార్గం మధ్యలో ఇటుకుల బట్టి, టీ ట్రీ సమీపంలో రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళుతున్న తెలంగాణ ఆర్‌టిసి బస్సు వేగముగా వెళుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. అయితే కొంత దూరం బస్సు వెళ్ళిపోయిందని, స్థానికులు కేకలు వేస్తూ బస్సుని వెంబడించి నిలుపుదల చేశారని పలువురు తెలిపారు. బస్సు ఢీకొట్టన సంఘటనలో ప్రత్తిపాటి నిహారిక, దేవీ,లకు కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిద్దరు ఇద్దరు మైనర్లు. ఈ ప్రమాదంలో శివప్రసాద్‌కు గాయలయ్యాయి. వీరు ముగ్గురిని మెరుగైన వైద్యం కొరకు కొయ్యలగూడెం ప్రయివేటు ఆస్పత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలోమహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రేలంగి దుర్గ, కుమార్తెతో కలిసి అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్ వైపు వస్తోంది. ఈ సమయంలో కుంకాల కొట్లు వద్ద ఎదురుగా వస్తున్న ఆర్‌టిసి బస్సు ఢీ కొని దుర్గ అక్కడికక్కడే మృతి చెందారు. దుర్గ కుమార్తె ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడింది. మృతురాలు దుర్గ భర్త దింపు కార్మికుడు. దుర్గ మృతితో గ్రామంలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి. దుర్గ కుమార్తె గర్భిణి కావడంతో అమలాపురం ఆస్పత్రిలో చెకప్ నిమిత్తం వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని కుటుంబం సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

### మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు మరింత వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ ఎం.సుమలత అన్నారు. చొప్పెల్ల పిహెచ్‌సిలో ప్రధాన వైద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం.సుమలతను కొత్తపేట డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నియమించిన విషయం విదితమే. అలాగే ఆమె సేవలను మరింతగా ప్రజలకు అందజేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌కు జిల్లా పీవోగా ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించిన తర్వాత సేవలలో భాగంగా డాక్టర్ సుమలత గురువారం చొప్పెల్ల పిహెచ్‌సి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు ఒక్కొక్క మండలం చొప్పున సందర్శించి వైద్య సేవలపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆమె వివిధ రికార్డులను పరిశీలించారు.

### ఘనంగా రాంబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మండపేట

పట్టణ వైసిపి నాయకులు, పారిశ్రామికవేత్త కొమ్ము రాంబాబు పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాంబాబు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పలువురు నాయకులు పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, కలువ పువ్వు సైంటర్ , బస్ స్టాండ్ కూడలలో రోగులు, అనాధలు వద్దులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.



## యానాం వార్తలు


సిబ్బందిని నిలదీస్తున్న చేపల వ్యాపారులు

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఆసీలు కట్టబోమని సిబ్బందిని నిలదీసిన చేపల వ్యాపారులు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఇందిరాగాంధీ మార్కెట్లో మౌలిక సదుపాయాల లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ చేపల వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మార్కెట్లో ఆసీలు వసూలు చేయడానికి వచ్చిన మున్సిపల్ సిబ్బందికి ఆశీలు కట్టము అంటూ నిలదీశారు. తమకు నీరు,విద్యుత్ సదుపాయం లేదని, క్లీనింగ్ కూడా సక్రమంగా లేదని, రబ్బరు మ్యాట్లు లేక మార్కెట్‌కు వచ్చేవారు జారి పడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు తమకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

### మత్స్యకార పెన్షనర్ల అంత్యక్రియ ఖర్చులు మంజూరు

పుదుచ్చేరివ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు మత్స్యశాఖ ద్వారా వృద్ధాప్య పింఛను పొందుతూ, ఎవరైనా మరణించినట్లయితే అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి (నామినికి) రూ.15 వేల ఇవ్వడానికి పుదుచ్చేరి ప్రభుత్వం జీవో జారీ చేసిందని మత్స్యశాఖ అధికారి డి.గొంతియ్య ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామంలో ఎవరైనా మరణించినట్లయితే మత్స్యశాఖ కార్యాలయంలో తెలియజేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆర్థిక సహాయం ఈ ఏడాది ఏప్రిల్ నుండి వర్తిసుందని, ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

### ఎస్‌సిల సంక్షేమ పథకాల కోసం మంత్రికి లేఖ

ఎస్‌సిల శాశ్వత విద్యాప్రయోజనాలకు పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న 28 ఎస్సీ బాలబాలికల హాస్టల్లను రెసిడెన్షియల్ స్కూల్స్ అప్గ్రేడ్ చేయాలని కోరుతూ పుదుచ్చేరి ఆది ద్రావిడ సంక్షేమ మంత్రి చంద్రికాప్రియాంక కు లేఖ రాసినట్లు గురువారం అంబేద్కర్ సంక్షేమ సంఘ వ్యవస్థాపకుడు పొనుగుమట్ల విష్ణుమూర్తి ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆంగ్లభాషలో పట్టుసాధించేలా సిబిఎస్ఇలో ఉన్నతవిద్యను పొందగలరని లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. 2006లో తాను ఈ ప్రతిపాదనను అప్పటి సిఎం ఎన్ రంగసామి రాష్ట్రఉన్నతస్థాయి కమిటీ చైర్మెన్‌గా అంగీకరించారన్నారు. తరువాత ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలను నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్‌సిలలో నాణ్యమైన విద్యకొరకు ఆశిస్తున్న రెసిడెన్షియల్ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడానికి ఇదే సరియైన సమయమన్నారు.గత ఏడాది బడ్జెట్లో ఎస్సీనిధులు రూ.400 కోట్లు వరకు కేటాయించారని అందుకు మోనట రింగ్ కమిటీ ద్వారా ఆనిధులను ఖర్చుచేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. ఎస్‌సి,ఎస్‌టి కళాకారులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.



లోగో ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఓ సీతారామారావు, సూర్యనారాయణమూర్తి

### ఎల్డర్ లైన్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో గురువారం ఆర్‌డిఓ జె సీతారామారావు అధ్యక్షతన వృద్ధులకు భరోసా కల్పిస్తూ ఎల్డర్ లైన్ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు తహశీల్దార్ పి గోపాలకష్ణ, వృద్ధుల సంక్షేమ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ పి.పుష్ప వల్లి, సంక్షేమ సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి, కార్యదర్శి ఎం. భాస్కరరావు, కె.సుధాకర్,వి శ్యామల,కే వి వి లక్ష్మిటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక దర్గా సెంటర్ లోని మన ఇల్లు వృద్ధుల ఆశ్రమాన్ని వీరు సందర్శించి వారి యోగక్షేమాలు,ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. వారిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అలాగే వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్‌లకు అర్హులైన వారికి పింఛన్లు మంజూరుకు కృషి చేస్తామన్నారు. అర్హులైన వారి వివరాలతో జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తును అందజేయాలని ఆశ్రమ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.


చేనేతలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సంక్షేమ సంఘం సభ్యులు

### నేత కార్మికులకు వైద్య ఖర్చులకు సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

ముప్పన రామారావు చేనేత వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ముప్పన రామారావు కళ్యాణ మండపంలో గురువారం అనారోగ్యంతో బాధపడుతున్న కాలెపు సత్యనారాయణ, బూడిద రత్నం, అల్లంకి రాజు, బూడిద వరలక్ష్మి లకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు జెట్టి వీర వెంకట సత్యం(రాజబ్బాయి) సభ్యులు బనిశెట్టి సత్యనారాయణ యఱ్రా ఆదినారాయణ, జలగం వెంకటకృష్ణ నాగేశ్వరరావు, పేరిశెట్టి మత్యుంజయరావు, తూతిక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### 21న బిసి సంఘం ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - కాజులూరు

మైనార్టీ బీసీ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘ అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు కోరారు. గురువారం మండలంలో తర్లంపూడి, గొల్లపాలెం, అయితపూడి గ్రామాలలో మైనార్టీ బీసీ సంఘం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ నెల 21వ తేదీన మైనార్టీ బీసీ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మీయ కలయిక సమావేశం ద్రాక్షారామ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపంలో ఏర్పాటుచేశామని. సమావేశానికి నియోజకవర్గ మైనార్టీ బీసీలందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఉపాధ్యక్షులు కానీల వీరభద్రరావు, కార్యదర్శి కణితి రాంబాబు, కోశాధికారి పోతాబత్తుల విజయ్‌కుమార్, వడ్డాది ధరణి, డి.సూర్యనారాయణ, వి.శ్రీనివాస్, పి.నూకరాజు, వి.సత్యనారాయణ, వి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



నేదునూరులో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు

### 'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-అయినవిల్లి

నేదునూరు గ్రామం లో వైసిపి అయినవిల్లి మండల జెసిఎస్ ఇంచార్జ్ పులిదిండి ప్రభాకర్ అధ్యక్షతన మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు పోస్టరలు ఆవిష్కరణ గురువారం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు ఆవిష్కరించారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గుమ్మడి దుర్గ భవాని, మొగిలి భ్రమరాంబిక, తరపట్ల ప్రకాశం తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** సమనస గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులతో కలిసి శుక్రవారం నుంచి జరిగే మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. అమలాపురం జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై వాలంటీర్లు, గృహ సారథులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కరికాల భక్త సంఘం డైరెక్టర్ కరెళ్ళ రమేష్ బాబు, అమలాపురం మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు, ఎంపిటిసి సభ్యుడు ఉడుము రామకష్ణ, సచివాలయ కన్వీనర్లు మామిళ్లపల్లి ఫణికుమాం తదితరులు పాల్గొన్నారు.


రావులచెరువులో ఓవర్ హెడ్ టాంక్ ప్రారంభిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

### అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం

అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అమలాపురం రావులచెరువులో ఓఎన్‌జిసి వారి సహకారంతో నిర్మించిన ఆర్‌ఒ ప్లాంట్‌ని మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. అల్లవరం మండలం డి.రావులపాలెం గ్రామపంచాయతీలో సిఎస్‌ఆర్ వేదాంత క్రేన్ ఎనర్జీ సహకారంతో రూ.35 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన 60 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించారు. అనంతరం అల్లవరం మండలం గుండెపూడి గ్రామంలో రూ.40 లక్షల తో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్సి బొమ్మి ఇజ్రాయేల్, స్థానిక సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


నిత్యావసర సరుకులు అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

### అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బండారులంకకు చెందిన కారుపర్తి నాగ సుందరి, కాశిన శ్రావణాంబలకు గురువారం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ తరఫున సాయం అందజేశారు. టార్పాలిన్, వంట సామగ్రి, హైజిన్ కిట్ నిత్యవసర సరుకులను సర్పంచ్ పెనుమల సునీత చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇదే ప్రమాదంలో పాక్షికంగా దెబ్బతిన్న 4 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కిచెన్ సెట్, హైజిన్ కిట్లు అందజేశారు. రెడ్ క్రాస్ కార్యదర్శి పి ఎస్ శర్మ, కోఆర్డినేటర్ రత్న ప్రసాద్, సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు సాయం

**కొత్తపేట** వాడపాలెంకు చెందిన కాంద్రేగుల సత్యవతి ఊపిరి తిత్తుల సమస్యతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కొత్తపేట మండల యువ శెట్టి బలిజ ఆమె అంత్యక్రియలకు రూ.5 వేల సాయం అందించారు. కార్యక్రమంలో శెట్టి బలిజ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 8న ఐడియల్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు



ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న చిరంజీవినీ కుమారి, పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - కాకినాడ

ఐడియల్ కళాశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 8వ తేదీన జరగబోయే గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు సన్నాహాలు చేస్తున్నట్టు కళాశాల వ్యవస్థాపకుల్లో ఒకరైన డాక్టర్ చిరంజీవి కుమారి గురువారం తెలిపారు. ఉన్నత విద్యను పేద పిల్లలకి అందించాలని సదుద్దేశంతో కాకినాడ ఐడియల్ కళాశాలను డాక్టర్ పివిఎన్ రాజు, డాక్టర్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి తాను స్థాపించినట్టు డాక్టర్ పి చిరంజీవి కుమారి తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న ఎందరో పూర్వ విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థితులలో స్థిరపడ్డారన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాహిత్య, సాంస్కృతిక క్రీడారంగంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. అలాంటి వారిలో భారత పార్లమెంట్ లోక్ సభ స్పీకర్‌గా కీ.శే.గంటి మోహనచంద్ర బాలయోగి, పద్మశ్రీ అవార్డు గ్రహీత సిరివెన్నెల సీతారామశాస్త్రి, వంటి ప్రముఖులందరూ ఈ కళాశాలలో విద్యను అభ్యసించారని తెలిపారు. 50 సంవత్సరాల ప్రయాణంలో ఎందరో పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారిని ఒకచోట చేర్చే వేదికగా ఈ గొల్డెన్. జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పి చిరంజీవి కుమారి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులందరూ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ నెల 8వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి రాత్రి వరకు స్థానిక సోమర్లకోట రోడ్డులో గల ఐడియల్ కాలేజీలో వేదికని సిద్ధం చేస్తున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు జస్టిస్ మాంధాత సీతారామమూర్తి, జస్టిస్ బివిఎల్ఎన్ చక్రవర్తి, ఐఎఎస్ అధికారి కన్నబాబు, కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఎందరో ఐపిఎస్ అధికారులు, సివిల్ అధికారులు, ఇతర రంగంలో అధికారు లుగా ఉన్న పూర్వ విద్యార్థులు, రాజకీయ, వాణిజ్యవేత్తలు ఈ ఉత్సవాలకు పూర్వ విద్యార్థులు అందరూ హాజరు కావాలని డాక్టర్ పి. చిరంజీవి కుమారి కోరారు.

### ఎదురుగా ఢీకొన్న లారీలు : తప్పిన ముప్పు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల పరిధిలోని సామర్లకోట-ప్రత్తిపాడు రహదారిలో పులిమేరు శివారులో గురు వారం తెల్లవారు జామున ఎదురుగా లారీలు ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో రెండు లారీల్లో ఉన్నవారికి ఎటువంటి గాయాలు కాలేదు. ఈ సందర్భంగా దివిలి సిఐటియు నాయకులు మాగాపు నాగు,రేలంగి వెంకటరావు, పాలాని సత్తిబాబు, సాలిపల్లి వెంకన్న, దేవాడ కష్ణ,గొల్లపల్లి దేవా, పూడి శ్రీను, గుండేసి రాజాలు మాట్లాడుతూ ఈ ప్రాం తంలో రోడ్డు మలు పులు ఎక్కువగా ఉండటంతో తరచుగా ప్రమాదాలు జతరుగుతున్నాయని, ఇటీవల కాలంలో జరిగిన ప్రమాదాల్లో మరణాలు కూడా సంభవించాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలీసులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


పులిమేరు వద్ద ఢీకొన్న రెండు లారీలు


రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రముఖులు

### వస్కా రెడ్డికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

నీలపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వస్కు రెడ్డి తల్లి వెంకాయమ్మ ఇటీవల మరణించారు. ఈమె గతంలో నీలపల్లి ఎంపిటిసిగా పోటీ చేసి ఓటమి చెందారు. రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు (బూరిబాబు), కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, బోయిడి వేణుగోపాల్, గంటా గోపి తదితరులు పరామర్శించారు.

### శెట్టి బలిజ సంఘం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మండపేట

శెట్టి బలిజ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పంపన శ్రీనివాస్ అన్నారు. మండపేట పట్టణ శెట్టి బలిజ సంఘం నూతన అధ్యక్షునిగా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక శెట్టిబలిజ కల్యాణ మండపంలో మండపేట పట్టణ పది సంఘాల నూతన కార్యవర్గం ఏర్పాటుకు సభ్యుల సమావేశం నిర్వహించారు. సంఘంఅధ్యక్షులుగా పంపన శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుత్తుల సత్తిబాబు, సెక్రటరీగా కుక్కల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా పెంకె గంగాధర్, కుక్కల రామారావులను ఎన్నుకున్నారు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు గుత్తుల గోవిందు, యాండ ప్రభాకర్ రావు, చొల్లంగి గోవిందు, నామాల చంద్రరావు, మారేడుబాక సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, మునిని శ్రీనివాసరావు, గెద్దాడ అన్నవరం ,పంపన కిట్టయ్య పట్టణ 10 సంఘాల పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

### సబ్సిడీపై విత్తనాల అందజేత

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రెడ్డిపల్లి గ్రామంలో సబ్సిడీ విత్తనాలను సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం రైతు భరోసా కేంద్రం లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సహాయ వ్యవసాయాధికారి నెల్లి వెంకటలక్ష్మి, కార్యదర్శి స్వాతి, విఆర్‌ఓ దొరబాబు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### దస్తావేజులు పడిపోయినవి

ఆత్రేయపురం మండలం, వెలిచేరు గ్రామం గ్రామానికి చెందిన **వార ఈశ్వరరావు, తండ్రి: ధర్మయ్య గారికి** సంబంధించిన కొత్తపేట గ్రామంలో సర్వే నెంబర్ 1339/2020లో చ॥గ॥134.33లు దస్తావేజులు వెలిచరు నుండి కొత్తపేట జిరాక్స్ నిమిత్తం తీసుకు వెళ్తుండగా మార్గ మధ్య పడిపోయినవి. దొరికిన వారు ఈ అడ్రస్ అందజేయగలరు.

**వార ఈశ్వరరావు**, తండ్రి: ధర్మయ్య, వెలిచేరు, ఆత్రేయపురం మండలం. సెల్ 63000 42818

### పాస్‌పుస్తకములు పడిపోయినవి

కొత్తపేట మండలం, మోడేకుర్రు శివారు, రాకుర్తి వారిపాలెం గ్రామానికి చెందిన జక్కంశెట్టి అర్జున్ రావు, తండ్రి: కృష్ణమూర్తి సంబంధించిన అంబాజీపేట మండలం చిరుతపూడి గ్రామంలో సర్వేనెంబర్ 9/4 లో 0.96 సెంట్లు తాలూకా పట్టాదార పాస్‌పుస్తకం నెంబర్ 189591రుకు ఖాతా నెంబర్ 219రు గల పట్టాదారు పాసుపుస్తకం టైటిల్ డీడ్స్ ఇంటి నుండి కొత్తపేట జిరాక్స్ నిమిత్తం తీసుకు వెళు ండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ అడ్రస్‌కు అందజేయగలరు.

**జక్కంశెట్టి అర్జున్ రావు**
తండ్రి: కృష్ణమూర్తి, సెల్: 99597 55767

### మహారాజశ్రీ తణుకు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 599/2022

**బిట్వీన్:**
పణితి పోలయ్య ...వాది
అండ్
దాపర్తి శ్రీనివాసు, తండ్రి: రామచంద్రరావు, అమ్మ మెస్, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం. ...ప్రతివాది

**నోటీసు**

వాది మీపై ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనే నిమిత్తం పై నెంబరు కేసు దాఖలు చేయగా, మీయొక్క అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట తెలుపుటకు ది.28-04-2023 తారీఖున వాయిదా అయి ఉన్నది. కావున పై కోర్టు వారి ఎదుట **ది.28-04-2023 సం॥రం తేదీన స్వయంగా గాని, మీయొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క అభ్యంతరములు తెలియపర్చవలెను.** లేని ఎడల మీ పరోక్షమున దావా విచారణ జరుగును అని తెలియపర్చడమైనది.

**కె.వి.ఎస్.రామారావు**
అడ్వకేట్, తణుకు.
సెల్: 83099 70708

## జైభీమ్ యూత్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-రాజోలు

శివకోటి కోనవారి గ్రూప్ లోని ది.శివకోడు జైభీమ్ యూత్ చేస్తున్న సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకమని శివకోటి సర్పంచ్ నక్కా రామారావు అన్నారు. గురువారం శివకోటి లో అంబేద్కర్ జయంతి కరపత్రాలను సర్పంచ్ ఆవిష్కరించారు .అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 13,14 తేదీలలో వివిధ సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని సర్పంచ్ తెలిపారు. ఈ నెల 13 న ఫింక్ హర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో విజయ హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ రాపాక రమేష్ బాబు ఆధ్వర్యంలో శివకోటి లోని కోనవారి గ్రూపులో ఉచిత వైద్య శిబిరం, ఉచిత మందులు పంపిణీ కార్యక్రమం, శ్రీ నేత్ర వైద్యాలయం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు దీనిని గ్రామంలో ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని సంఘ అధ్యక్షులు గెద్దం లోకేష్ తెలిపారు. కార్యక్ర మంలో శ్రీ వెంకటేశ్వర యువజన సంఘం అధ్యక్షులు కోన వరప్రసాద్, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీ కార్యాలయము - మారేడుబాక

రి.క.నెం. 15/2023 — **టెండరు నోటీసు** — తేది.07-04-2023

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని మారేడుబాక గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడున్నవి. సదరు టెండర్లు ది.13-04-2023 సంవత్సరము తేదీ గురువారం మధ్యాహ్నం గం॥ 12:00 ని॥ల వరకు మారేడుబాక గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గారి టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం॥ 2:00 ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామ పంచాయితీ పనిచేయువేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

షెడ్యూలు

| వ.నెం | అయిటము వివరములు | టెండరు ధరావత్తు |
|---|---|---|
| 1 | 2023-24 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయితీకి కావలసిన ముగ్గు, బ్లీచింగ్, మొ॥లగు ప్రజారోగ్య సామాన్లు సప్లయి చేయుట | రూ.100/- |
| 2 | 2023-24 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయితీకి కావలసిన చేతి పైపులు మరియు కుళాయి విడిభాగములు సప్లయి చేయుట | రూ.100/- |
| 3 | 2023-24 సంవత్సరమునకు గాను గ్రామ పంచాయితీకి కావలసిన వీధి లైట్లు విడి భాగములు సప్లయి చేయుట | రూ.100/- |

**మట్టపర్తి గోవిందరాజు**, సర్పంచ్, గ్రామపంచాయితీ, మారేడుబాక
సం/- **ఎస్.అనిల్ కుమార్**, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, మారేడుబాక, మండపేట మండలం

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT: YELAMANCHILI
O.S. 12/2020

**Between:**
Smt. Pyla Saroja ...Plaintiff
**And:**
Sri Pyla Nagaraju & others ...Defendants

**SUMMONS**

To,
D-7: **Sri Kotaru Satyanarayana,** S/o. Laxmana Rao, Hindu, aged 62 years, R/at D.No.36-4-26, Manthina Gardens, Vadrevu Nagar, Tilak Road, Rajahmundry, East Godavari District.
D-8: **Sagi Sambamurthy Raju,** S/o. Jogi Jagannadha Raju, Hindu, aged 55 years, R/at Garbham (V), Merakamedidam Mandal, Vizianagaram District.
D-9: **The Managing Director,** M/s. Juventus Infrastructure Projects Pvt. Ltd., Reg. Office # 8-3-214/16/1 & 2, Flat No. 301, Sai Srinivasam Apartments, Srinivasa Nagar, Hyderabad-38.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the Senior Civil Judge at Yelamanchili in O.S.12/2020 on **18-04-2023** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will Pass an ex-parte orders against all of you.
(This is the Order of the Hon'ble Senior Civil Judge Court at Yelamanchili)

**D.V.V.R. PRATAP & R. SARADA NAGARJUN**
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT: YELAMANCHILI
I.A. 197/2020 in O.S. 12/2020

Between:
Smt. Pyla Saroja ...Petitioner/Plaintiff
**And:**
Sri Pyla Nagaraju & others ...Respondents/Defendants

**NOTICE**

To,
R-7: **Sri Kotaru Satyanarayana,** S/o. Laxmana Rao, Hindu, aged 62 years, R/at D.No.36-4-26, Manthina Gardens, Vadrevu Nagar, Tilak Road, Rajahmundry, East Godavari District.
R-8: **Sagi Sambamurthy Raju,** S/o. Jogi Jagannadha Raju, Hindu, aged 55 years, R/at Garbham (V), Merakamedidam Mandal, Vizianagaram District.
R-9: **The Managing Director,** M/s.Juventus Infrastructure Projects Pvt. Ltd., Reg. Office # 8-3-214/16/1 & 2, Flat No. 301, Sai Srinivasam Apartments, Srinivasa Nagar, Hyderabad-38.

Please take notice and appear either in person or through an Advocate before Hon'ble Court of the Senior Civil Judge at Yelamanchili in I.A.197/2020 in O.S.12/2020 on **18-04-2023** at **10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will Pass an ex-parte orders against all of you.
(This is the Order of the Hon'ble Senior Civil Judge Court at Yelamanchili)

**D.V.V.R. PRATAP & R. SARADA NAGARJUN**
Advocates,Visakhapatnam